## తియ్యని శత్రువుకు

# పరిష్కారం చూపేలా..

## అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సువర్ణ అవకాశం

- రేపు వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా స్పెషల్ క్యాంపు
- షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా ఓపీ, ఎఫ్‌బీఎస్, పీపీబీఎస్ ఫ్రీ స్క్రీనింగ్
- అవసరమైన ఏ ఇతర పరీక్షలు ఐనా 50% రాయితీ
- అత్యంత అనుభవజ్ఞులైన వైద్యులచే ప్రత్యేక వైద్య పరీక్షలు
- అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఎండీ, ప్రముఖ చెస్ట్, ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ బాబురావు

శామ్, నవంబర్12(కెరటం ప్రతినిధి)

షుగర్ వ్యాధి... ఈ వ్యాధితో బాధపడే వారు ఇంటికి ఒక్కరైనా ఉంటారంటే అతిశయోక్తికాదు. ఎందుకంటే మారిన ఆహారపు అలవాట్లు... ఉరుకుల పరుగుల జీవితంలో శరీరానికి తగినంత వ్యాయామం లేకపోవడం.. పని ఒత్తిడి... మానసిక ఆందోళన.. ప్రధానంగా ఈ వ్యాధికి మూలకారణంగా మారుతున్నాయి. తరచుగా మూత్రవిసర్జన చేయడం , దాహం పెరగడం, ఆకలి పెరగడం వంటి లక్షణాలు తరచుగా ఉంటాయి . చికిత్స చేయకుండా వదిలేస్తే, మధుమేహం అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది . తీవ్రమైన సమస్యలలో డయాబెటిక్ కీటోయాసిడోసిస్ , హైపరోస్మోలార్ హైపర్గ్లైసీమిక్ స్థితి లేదా మరణం వంటివి ఉంటాయి. తీవ్రమైన దీర్ఘకాలిక సమస్యలలో హృదయ సంబంధ వ్యాధులు, స్ట్రోక్ , దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి, పాదాల పూతల, నరాలకు నష్టం, కళ్ళు దెబ్బతినడం వంటివి ఉంటాయి. ఈ వ్యాధితో బాధపడే వారికి సరైన పరిష్కార మార్గం చూపించే దిశగా ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది కొత్తగూడెంలోని



అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఎండి డాక్టర్ బాబురావు

అమృత మల్టీ స్పెషాలీటీ ఆస్పత్రి.

రేపు వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా సోమవారం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసింది. ఈ క్యాంపులో భాగంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు అమృత హాస్పిటల్ ఓపీ, ఎఫ్‌బీఎస్, పీపీబీఎస్ ఫ్రీ స్క్రీనింగ్‌ను ఉచితంగా అందిస్తోంది. అవసరమైన ఏ ఇతర పరీక్షలు ఐనా 50% రాయితీ సౌకర్యాన్ని అందిస్తోంది. ఉబకాయస్తులు, షుగర్ వ్యాధిగ్రస్తుల పిల్లలు, హై బీపీ, గుండె, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన వారు, హై కొలెస్ట్రాల్ ఉన్నవారు, 30 సం దాటిన వారు, మానసికంగా వేదనకు గడుపుతున్నవారు, ఒకే రకమైన జీవన విధానం గడుపుతున్న వారు షుగర్ వ్యాధితో బాధపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. షుగర్ వ్యాధి లక్షణాలు చాలా షుగర్ ఉన్నప్పుడు మాత్రమే ఉంటాయి. కనుక పైన చెప్పబడిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జయ ఎండీ, సీసీడీఎం (డయాబెటా లజిస్ట్), డాక్టర్ బాబురావు ఎండీ(పల్మనాలజిస్ట్), ఎఫ్‌సీసీఎస్ అండ్ ఐడీసీసీఎం(ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్), సీసీడీఎం (డయాబెటాలజిస్ట్) కోరారు.

అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల ఆదర అభిమానాలు పొందిన మన అమృత హాస్పిటల్ ప్రారంభించి 3 సం. పూర్తి చేసుకొని 4 సం.లోకి అడుగు పెట్టిన తరుణంలో పూర్తిస్థాయి చిన్న పిల్లల వైద్య విభాగాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. దీనిలో భాగంగా అమృత హాస్పిటల్ చిన్న పిల్లల వైద్య విభాగం నందు అనుభవజ్ఞులైన వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, డీసీహెచ్, డీఎన్‌బీ, డాక్టర్ రాజేష్ ఎండి అందుబాటులో ఉండడంతో పాటు బరువు తక్కువ శిశువులకు, ఉమ్మనీరు తాగిన శిశువులకు, పుట్టుకతో వచ్చే కామెర్లు, ఊపిరితిత్తుల సంబందిచిన వ్యాధులకు, ఎదుగుదల లోపం, బుద్ధి మందగించడం మొదలగు వ్యాదులకు హైదరాబాద్ వరకు వెళ్ళే అవసరం లేకుండా ఇప్పుడు అదే వైద్యము మన హాస్పిటల్ నందు అందించుటకు వైద్య బృందం 24 గం. అడ్వాన్స్ ఎన్ఐసీయూ అండ్ పిఐసీయుతో సిద్ధంగా ఉంది. కాగా, నవంబర్ 14 చిల్డ్రన్స్ డేను పురస్కరించుకుని, నవంబర్ 1 నుంచి నవంబర్ 14 వరకు 12 సం.లు ఆ లోపు పిల్లలకు ఉచిత కన్సల్టేషన్ కల్పించారు. గత 13 రోజులుగా విశేష స్పందన వచ్చింది. చివరి రోజు నవంబర్ 14 కావున, భద్రాది జిల్లా వాస్తవ్యులు అందరు మా సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఎండీ, ప్రముఖ చెస్ట్, ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ బాబురావు తెలిపారు. అపాయిట్‌మెంట్ కొరకు నెంబర్లు 7901626181, 08744295116 సంప్రదించాలని తెలిపారు.

---

# పర్యావరణ పరిరక్షణ సకల జీవరాశులకు రక్షణ

- భావితరాలు ఆరోగ్యంగా జీవించాలంటే పర్యావరణ సమతుల్యత తప్పనిసరి
- మొక్కలు నాటడం ప్రతి పౌరుని బాధ్యత
- ప్రకృతి ప్రేమికులు, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య
- విజయవంతంగా మొత్తం 50 మొక్కలు నాటిన ఎంవీఐ
- ఎంవీఐని చూసి స్ఫూర్తి పొంది మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేసిన పలువురి నాయకులు

శామ్, నవంబర్12(కెరటం ప్రతినిధి)

పర్యావరణానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు... తమ వంతు బాధ్యతగా విరివిగా మొక్కలు నాటాలని, వాటిని పెంచాలని.. ప్రకృతి ప్రేమికులు, మోటార్ వెహికల్స్





ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య ప్రజలను కోరారు. శనివారం ఉదయం చింతగూడెం(ముత్తగూడెం)లోని గోపాల మిత్ర (పశువుల ఆసుపత్రి) ఆవరణలో... ప్రకృతి హరిత దీక్షలో భాగంగా 46వ రోజున బాదం, నేరేడు రెండు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా... గ్రామ పంచాయతీ సర్పంచ్ తిరుమలశెట్టి నాగదాసు, స్థానిక యం.పి.టి.సి పోతురాజు వెంకట కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడిన అడవులను.. తమ అవసరాలకు కోసం నరకడం వలన.. మానవులు, మిగిలిన జీవరాశుల జీవన విధానానికి.. ఆటంకం కలుగతుందని అన్నారు. స్థానిక యంఆర్‌పియస్ నాయకులు కొలికపోగు అంజయ్య మాట్లాడుతూ.. యంవిఐ వెంకట పుల్లయ్య ప్రకృతి హరిత దీక్ష చేపట్టి ప్రతి రోజూ మొక్కలు నాటడం చూసి స్ఫూర్తిని పొంది.. తన వంతు బాధ్యతగా మొక్కలను నాటే ఏర్పాటు



చేయడం జరిగిందని తెలియజేశారు.

ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. ప్రకృతి హరిత దీక్ష తీసుకొని ప్రతి రోజూ మొక్క(లు) నాటుతూ..46 రోజుల్లో... విజయవంతంగా మొత్తం 50 మొక్కలు నాటడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. సమస్త మనవాళితో పాటు సమస్త జీవకోటికి కూడా గాలి, నీరు, ఆహారం, అనుకూలమైన వాతావరణం అవసరమని.. అందుకు మూలం.. మొక్కలు, చెట్లు అని... వాటిని.. కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. భావి తరాలు ఆరోగ్యంగా జీవించాలంటే.. పర్యావరణ సమతుల్యత... తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో.. పెద్దలు వెంకటేశ్వర రావు, మేస్త్రీ నరసమ్మ, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.